దిన పత్రిక తొలి సమయం

శుక్రవారం । 12 । జూన్ । 2026

# అమ్మిన భూములకు అడ్డం తిరిగి దౌర్జన్యం చేస్తున్నారు

## - గతంలో విక్రయించిన భూమిపై

## నేడు వివాదం సృష్టిస్తున్నారు

**కొత్తగూడెం (సూర్యోదయ వార్త)**

లక్ష్మీదేవిపల్లి మండలంలోని సాటివారిగూడెం గ్రామానికి చెందిన వజ్జాపాపమ్మ నుంచి సర్వే నంబర్ 53/1లో ఎకరం 37 గుంటల భూమిని కొనుగోలు చేయడం జరిగిందని, కొనుగోలు చేసిన ఆరు నెలల అనంతరం భూమిపై వివాదాన్ని సృష్టించి ఆ భూమిని మాకు తిరిగి ఇచ్చేందుకు నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని భూ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం బాధితులు గుగులోత్ విష్ణు, వర్సా లక్ష్మయ్య, మనోహర్, నీరజ, ప్రేమేందర్, రేవంత్ లు విలేఖరులతో మాట్లాడుతూ 2016లో భూమిని కొనుగోలు చేయడం జరిగిందని, క్రయ విక్రయాలకు సంబంధించిన పత్రాలు తమ వద్ద ఉన్నాయని అన్నారు. లావాదేవీలకు సంబంధించిన ఆన్లైన్ ట్రాన్సక్షన్ రూ.20 లక్షలు వరకు చేశామని, మిగిలిన డబ్బులు నగదు రూపంలో చెల్లించామని, వీటికి సంబంధించిన పూర్తి వివరాలు తమ వద్ద ఉన్నాయని, కావాలనే దురుద్దేశంతో తాము కొనుగోలు చేసిన భూమిని రాకుండా అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై హైకోర్టును వెళ్లడం కూడా జరిగిందని, భూమిని విక్రయించిన వారు కోర్టు వాయిదాలకు రాకపోవడంతో కోర్టు తమకు



అనుకూలంగా తీర్పు ఇచ్చిందని చెప్పారు. ఇటీవల కోర్టు నుండి ఆదేశాలు రావడంతో తాము కొనుగోలు చేసిన భూమిలో ఇంటి నిర్మాణం కోసం చదును చేసుకోవడానికి వెళ్లగా భూమి అమ్మిన వజ్జా పాపమ్మ, భాస్కర్, చందు, ఆ భూమికి ఎటువంటి సంబంధం లేని మరో వ్యక్తి కోలా కుమార్ అనే విలేఖరి అక్కడికి వచ్చి తమను అడ్డుకునే ప్రయత్నం చేశారని అన్నారు. ఈ విషయమై లక్ష్మీదేవిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశామని, తమకు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.